# నేను మగాణ్ణి నేను మృగాన్ని



రాక్షసపల్లి సీత

"లోలితా చదివావమ్మా? అదో పిచ్చిగాని నాకేమీ నచ్చలేదు. అలా ప్రతి మనిషి ఊహా చిత్రించాలంటే అంతకంటేపిచ్చిఆసక్తి కలిగించే నవలవుతుంది. నాకుమటుకు నాకు పెళ్ళి మొదటిరోజుల్లో 'కామూ'ను చూస్తేచాలు ఎలా వుండేదో!'' అన్నారు దామోదరం గారు, కళ్ళద్దాలకింద క్రీగంట చూస్తూ.

''పోదురూ''అంది కామేశ్వరమ్మ. ''పిల్లలున్నారని లేదు. కూతుళ్ళని లేదు. అందరి ముందూ ఇదేవరస. ముసలితనం మీద పడుతోంటే పడుచుదనం అనుకుంటున్నారా ఏమిటి!''

ఇక్కడ కామేశ్వరమ్మగారు ఉదహరించిన చిన్నపిల్లలు వాళ్ళ ఇద్దరమ్మాయిల జ్యేష్ఠ సంతానాలు. ఒకళ్ళకే ఏమీతోచక నాలుగేళ్ళ అయిదేళ్ళ పిల్లల్నిద్దర్నీ తమవద్ద వుంచుకుంటున్నారు. దామోదరంగారు మాట్లాడుతున్న వ్యక్తి పేరు చంద్రభాను.

"ఏమోనండీ నాకూ నచ్చలేదు'' అంది ముక్తసరిగా భాను.

మన దేశంలో వివిధ ప్రాంతాలలో, వివిధ అరణ్యాలలో సింహాల సంఖ్యా మొత్తం ఎంత అన్న విషయాన్ని తేల్చడం కష్టమే. అయినా, సింహాల సంఖ్యను లెక్కించడానికి ప్రయత్నం జరిగింది; **1950**వ సంవత్సరంలోని వివరాల ప్రకారం మన దేశంలోని సింహాల సంఖ్య **146; 1955** నాటికి ఈ సంఖ్య **290**కి హెచ్చింది. **1968**లో సేకరించిన వివరాల ప్రకారం మన దేశంలోని సింహాల సంఖ్య **177**కు తగ్గింది. ఈరోజుటి అంచనాల ప్రకారం మన సింహాల సంఖ్య **190.** మృగరాజుల సంఖ్యను పెంచడానికి ప్రయత్నించాలని సింహ ప్రియుల అభిప్రాయం.

భాను దామోదరంగారి కుమార్తె కాదు. దామోదరంగారి కుమార్తెలు అసూయపడేటంత అందమైనదీ, వాళ్ళిద్దరికన్నా నాలుగేళ్ళ చిన్నదీ. భానుకు జోగారావుతో వివాహమయి రెండేళ్ళయింది. ఆమె భర్త హైదరాబాదులో వో కంపెనీలో పనిచేస్తున్నాడు. భానుకూడా అక్కడే ప్రభుత్వోద్యోగి. కాని ఈమధ్య నాలుగు నెలల క్రితం భానును ఇక్కడకు ట్రాన్స్ఫరు చేసేరు. ''అయ్యా మాది యువదంపతుల సంసారం. మమ్మల్ని విడదీయడం మీకు న్యాయం కాదు'' అని మొరపెట్టుకున్నారు వాళ్ళు. ''తర్వాత చూద్దాం'' అన్న సమాధానం వచ్చింది. దామోదరంగారు రిటైరయిన సూపరింటెండింగు ఇంజనీరు. జోగారావుకు చాలా దగ్గర బంధువులే. దామోదరంగారి రెండో అమ్మాయిని జోగారావుకు చేద్దామని ప్రయత్నం జరిగిందిగాని, గ్రాడ్యుయేటు అయిన అందాల చంద్రభాను అతణ్ణి ఎక్కువగా ఆకర్షించింది. జోగారావు పరిస్థితిని చెప్పి ఆ ముసలి దంపతుల సహాయాన్ని అర్థించేడు. కొన్నాళ్ళపాటు తన భార్యను వాళ్ళ ఇంట్లో ఉండనిచ్చేందుకు ''నువ్వు అల్లుడివి కాకపోతేమానె. అల్లుడివే అనుకుంటాం. పోనీలే ఆ పిల్ల మాకేంబరువు? వుంచు...మా పిల్లే ఆమె'' అన్నారు వాళ్ళు. ప్రతి శనివారం సాయంత్రం జోగారావు ఇక్కడకు వచ్చేస్తాడు. రెండుమూడు శెలవులుంటే చంద్రభానే హైదరాబాదు వెళ్ళేది...

''...చంద్రభాను లావుకుతగ్గ పొడవు. పెద్ద కళ్ళు. కిందిపెదవి అచ్చంగా వో పగడంలాగా. వొళ్ళు కావలసినచోటల్లా కావలసినట్టుగా, మగవాడు కోరుకునే, మగవాణ్ణి ఆకట్టుకునే సౌందర్యం. అంతాచేసి ఇరవై రెండేళ్ళు వుండవు. ఆమె ఆకర్షణకు లోనయ్యే తండ్రిఇష్టాన్ని కాదని జోగారావు ఈ పిల్లను చేసుకునేందుకు మారాం చేసేడని వాళ్ళకు తెలుసు. అయినా కూతుళ్ళ సంసారాలు బాగున్నాయి. అదే పదివేలనుకుంటున్నారు వాళ్ళు. పైగా కూతుళ్ళ మొగుళ్ళ వుద్యోగాలు జోగారావు వుద్యోగం కన్నా బావున్నాయి. అదొక సంతృప్తి వాళ్ళకు.

...భాను దామోదరంగారిని ''నాన్నగారూ'' అని కామేశ్వరమ్మగార్ని ''పిన్నీ'' అని పిలుస్తుంది. అయినా మొదట్లో వో రెండు నెలలు ఆ యింట్లో చాల బెరుకుగా గడిపింది. కాని వాళ్ళ రెండో అమ్మాయి ఒకసారి పుట్టింటికి వచ్చి వో పదిరోజులుండి వెళ్ళిపోయేనాటికి పూర్తిగా భాను ఆ యింట్లో

కలిసిపోయింది. వో పది రోజులపాటు ఇద్దరూ లుంగీ కుర్తాలతో ఇంట్లో తిరిగేరు. సాయంత్రం దామోదరంగారితో కలిసి నడకకు వెళ్ళేవారు అయితే భానుకు లుంగీ కుర్తా వేసుకోవడం నేర్పింది జోగారావే. ఆమె నడుస్తోంటే వొళ్ళు పిటపిటలాడుతూ అందులో కదుల్తోంటే చూసే జోగారావుకు ఉద్రేకం ప్రతిసారీ కొత్తగా కట్టలు తెంచుకుంటుంది. అయితే భాను మాత్రం రాత్రిళ్ళు అతడికోసం కట్టుకుని, లేవగానే తీసేసేది. కాని దామోదరంగారి రెండో అమ్మాయి అస్తమానం వాటితోనే వుండడం చూశాక, కామేశ్వరమ్మగారు మరేం ఫర్వాలేదు వేసుకో భానూ- ఈ రోజుల్లో అందరూ వేసుకుంటున్నవే. నీ యింటో నువ్వు తొడుక్కోవూ?'' అన్నతర్వాత భానూ వేసుకుంటోంది.

భానూ ప్రస్తుతం 'లోలితా' నవల పుచ్చుకుని దామోదరంగారి ఎదుట కూర్చుంది. ఊదారంగు కుర్తాలోనూ, గళ్ళలుంగీలోనూ భాను వుంది. ఫ్యాను హై స్పీడులో వుంది. అంతకు వో అరగంటక్రితమే భానూ ఆఫీసు నుంచి వచ్చింది. స్నానంచేసి బట్టలు మార్చుకుని, పౌడరు వొళ్ళంతా పట్టించుకుని తాజాతనాన్ని అనుభవిస్తూ కూర్చుంది. జోగారావు ఆ రోజు పొద్దుటే వెళ్ళేడు తెల్లవారుఝామున లేచి. అంతకు ముందు రోజు రాత్రి ఒక సంభాషణ నడచింది వాళ్ళిద్దరిమధ్యా- ''చదివిస్తాను. ఏ 'లా' యో చదివి ప్రాక్టీసు పెట్టగూడదా! మనకీ ట్రాన్స్‌ఫర్ల గందరగోళం తప్పుతుంది. ఇప్పుడు ఫరవాలేదు. రేపు పిల్లలు పుడితే ఎలాగ ?'' అన్నాడు జోగారావు.

'లోలితా' నవలను తదేకంగా— కథలో ముసలివాడు చిన్నపిల్లను కామోద్రేకంలో వర్ణించడం వరుసగా చెప్పుకుపోతున్నారు దామోదరంగారు.

*　　*　　*

పరుపుమీద లేచి కూర్చుని- ''నాన్నగారూ మంచినీళ్ళు కావాలా ?'' అంది భాను దుప్పటిని మీదకు లాక్కుని కప్పుకుంటూ. ఉక్కగా వుందని తలుపు తెరచివుంచింది.

ఆయన తల వూపేడు వద్దన్నట్టు.

''భానూ ...'' అన్నాడు కసిగా దామోదరం.

''నేను మీ కూతురు ఉమ లాంటిదాన్ని'' అన్నది భాను.

అతను దగ్గిరకంటూ, వుచ్చులో బిగించేందుకు, ఎటూ తప్పుకుపోనీయకుండా, ఆహారంమీదికి వస్తున్న జంతువులా వస్తోంటే.

''అవును నా కూతురివయస్సులో వున్న దానివే'' అన్నాడాయన.

''నన్ను పాడుచేస్తారా ?'' భాను అడిగింది ఆఖరి ప్రయత్నాన్ని చేయబోతూ. పరిస్థితులన్నీ ఆకళింపు తెచ్చుకుంది. అన్నీ అతని కనుకూలంగా వున్నాయి.

''రెండు నెలల నా శ్రమకు ఈ ఒక్క రోజు తగినట్టుగా చిక్కింది. నా కళ్ళయెదుట ప్రతిక్షణం నువ్వే కనిపిస్తున్నావు. నేను చేస్తున్నది పాపమే అవుగాక. నేను ఇలా తీరని కోరికతో చావలేను. నువ్వు నీకు తెలియకుండా నన్ను కవ్వించావు. జోగారావు వచ్చిన రాత్రుళ్ళు నా నిద్రను ఈ గదికున్న తలుపు కన్నాలికి అంకితం చేస్తుండేవాడిని...''

ముసలి నక్కలా దామోదరం ఆమె మీద పడ్డాడు. భాను అతడ్ని గెంటివేయా

*సంతోషరావు బాగా తాగేసి తూలుతూ ఇంటికి వచ్చాడు. 'డియర్ ఇవాళ మా క్లబ్బులో మధుసేవ పోటీ జరిగింది.' అన్నాడు భార్యను చూసి. "అయితే రెండో ప్రైజు ఎవరికి వచ్చింది" అన్నది ఆ లలనామణి.*

లనీ, తను కూడదీసుకున్న బలంతో పోరాడాలనీ ప్రయత్నించింది. ఉపవాసపు నీరసంతో సత్తువలేకుండా పోయింది. అంతలో దయా దాక్షిణ్యాలు లేని దెబ్బను దామోదరం చేయి ఆమె చెంపమీద కొట్టింది. దాంతో ఆమె ఆలోచించగలిగిన నాడులన్నీ దిమ్మెర పోయాయి.

అతను తన చెవిలో ఎన్నో శ్లాఘనలు వూదుతున్నాడు. తనకు తెలియకుండానే జుగుప్సస్థానంలో- తన శరీరం- ముసలాడు కోలుకుంటున్న శక్తిని అందుకునేందుకు అర్రులు చాస్తోంది. ఇతడ్ని నేను నాన్నగారని పిలిచేను. ఇతను నన్ను కూతురుగా భావించేడు. తర్వాతతర్వాత చాటుగా ప్రేయసిగా కాంక్షించేడు. నేను అతనికి మధురతను అందించదల్చుకున్నాను. ఒడిపస్ తన తల్లి జొకాస్తాతో సంభోగించడం, ఆమెకు పిల్లల్ని కలుగజేయడం గ్రీకు పురాణాల కథ. ఈజిప్టు రాజరికాల్లో అన్నాచెల్లెలూ దంపతులు కావడం, భారతదేశంలో పాతివ్రత్యం... ఫేషన్లు. ఏ దేవుడూ నన్ను రక్షించడేం!

ముసలాడు ప్రజ్వలించేడు. చెడిన భాను చెడిపోయింది. ఆ రాత్రంతా ఒక నిర్ణయాని కొచ్చి ఆమె ముసలాడికి సర్వాత్రా తన్ను అందించింది. అతను విజృంభించేడు. నాలుగేళ్ళ తర్వాత స్త్రీ పొందు అన్నాడు. ఆస్థంతా ఆమె పేర అన్నాడు. తన్ను సుఖపెట్టడం ఉద్యోగం చేసుకోమన్నాడు. జోగారావు జీతమెంతన్నాడు. ఆమెలోపలి మనిషి- బాహ్య వాతావరణాన్నీ, సమాధానాలు ఇచ్చే తెలివినీ పోగొట్టుకుని నిశితంగా కర్తవ్యాన్ని ఆలోచిస్తోంది. తండ్రి అయినా సరే- మగాడు మగాడే. తల్లి అయినా ఆడది ఆడదే. మృగాలకు ఆలోచనలూ, మంచి చెడులూ, వావి వరసలూ వుండవు.

'లోలితా' పుస్తకం పేజీలు ఫ్యానుగాలికి రెపరెప కొట్టుకొంటున్నాయి.

ఎంతో నిశ్శబ్దం నిండిన ఆ అర్థరాత్రి సమయంలో ముసలి దామోదరం బరువుగా పీలుస్తున్నగాలీ, ఉండిఉండి భాను కదిలినప్పుడు అయిన మంచం చప్పుళ్ళూ తప్ప, మరో బాహ్యప్రపంచమే లేదు ఆ వాతావరణంలో. దామోదరం మస్తిష్కంలో స్వర్గం అనే దానికి నిర్వచనం వెలుగుతోంది. భాను మెదడులో- గొరిల్లాలూ, చింపాంజీలూ, రాతియుగం, లోహయుగం, నాట్యాలూ, క్లబ్బులూ ఒకదానివెంట ఒకటి ఊహాపథంలో కదులుతున్నాయి. ఆ వెనువెంటనే ఆమెకు నిష్కల్మషమయిన ప్రేమమూర్తులూ, ఆరాధ్య ప్రేమదైవాలూ మెదులుతున్నాయి. దామోదరం అత్యద్భుతంతో అవలోకించే ఆమె ముఖంలో- కనులు మూసుకునే వున్నాయి. ఆమె ఒకటి రెండు సార్లు అస్పష్టంగా అనిశ్చలతో జోగారావు పేరును ఉచ్చరించింది.

* * *

ఆ మర్నాడు పొద్దుట-చూడగూడని చోట సాగి చితికిపోయిన అవయవాల్తో నిర్జీవంగా పడివున్న దామోదరాన్నీ, కరెంట్ షాక్‌తో చచ్చిపోయిన భానూనూ వంటలక్క మొదట వ్యక్తిగా చూసింది. *